కేటీఆర్‌ను కలిసిన గిరిజన యువకుడు

మాజీ మంత్రి కేటీఆర్‌తో రాజేశ్‌నాయక్

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 22 : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మండలంలోని అక్కారం గ్రామానికి చెందిన గిరిజన యువ నాయకుడు రాజేశ్‌నాయక్ మర్యాద పూర్వకంగా తెలంగాణ భవన్‌లో కలిశాడు. నల్లమల ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మంత్రికి తెలిపినట్లు రాజేశ్‌నాయక్ తెలిపారు. భవిష్యత్తులో నిరుద్యోగ యువత సమస్యలపై పనిచేయాలని, గత పది ఏండ్ల లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు పోరాటం చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ దిశా నిర్దేశం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 22 : కాలం చెల్లిన రేషనలైజేషన్ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని టీయూటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి శైలం రవీందర్ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట తక్కువ ఉపాధ్యాయులను, విద్యార్థులు తక్కువగా ఉన్నారని దీనిని సర్దుబాటు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులు ఉన్న చోట ఇద్దరు ఉపాధ్యాయులు 60 మంది విద్యార్థులు ఉన్న చోట ఇద్దరు ఉపాధ్యాయులు ఉంచాలనడం అసంబద్ధం అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాల వల్ల విద్యా ప్రమాణాల ఫలితాల ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు.

'తిరుమల వెంకన్నస్వామి.. మమ్ము మన్నించు'

సమావేశంలో మాట్లాడుతున్న బాలాజీ

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 22 : తిరుమల వెంకన్నస్వామి మమ్ము మన్నించు అని అయ్యప్ప సేవా సమాజం కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి బాలాజీ అన్నారు. ఈసందర్భంగా ఆదివారం పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పాలకులు, తిరుమల తిరుపతి పాలకమండలి చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనస్సులు గాయపడేలా ప్రవర్తించిన తీరును అందరూ ఎండగట్టారు. గతంలో వీరు తీసుకున్న అనేక నిర్ణయాల వల్ల వేంకటేశ్వర స్వామికి భక్తులను దూరం చేయాలని చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో పవిత్రమైన స్వామి వారి లడ్డూ తయారీలో నాణ్యతను పాటించకుండా చేసిన అపరాధం క్షమించరానిదన్నారు. వారికి కాలమే తగిన గుణపాఠం చెబుతోందని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం అయినా తిరుమల తిరుపతి ఆలయ విశిష్టతలను కాపాడాలని వారు కోరారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు ఆలయాల అధ్యక్షులు, సంఘాల నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలి

- సింగిల్ విండో మాజీ చైర్మన్ యాదయ్యగౌడ్

చారకొండ, సెప్టెంబర్ 22 : ఎన్నికలో రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా పూర్తిస్థాయిలో రైతులందరికీ మాఫీ చేయాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ యాదయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక వాగ్ధానాలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారని చెప్పారు. రెండు లక్షల పైన ఉన్న రైతుల రుణమాఫీ గురించి నేటి వరకు ఏలాంటి మార్గదర్శకాలు రాక పోవడంతో తమ రుణాలు మాఫీ అవుతాయా లేదా అని రైతులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ యువజన మండలా ధ్యక్షుడు చండీశ్వర్‌గౌడ్, నాయకులు జంగయ్య గౌడ్, జానపండు, కమలాకర్‌రావు ఉన్నారు.

ఉమ్మాపూర్-నిజాంబాద్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న మలుపు

మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు

- కనిపించని సూచిక బోర్డులు
- నిత్యం జరుగుతున్న ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు

వంగూరు, చారకొండ మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లోని మూలమలుపులు, లోతైన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. కనీసం సూచికబోర్డులు కూడా లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరగుతున్నాయి. ఈ ఘటనల్లో పలువురు వాహనచోదకులు ప్రాణాలు కోల్పోతుండగా మరికొందరు క్షతగాత్రులైన సంఘటనలు అనేకం ఉన్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కల్వకుర్తి-దేవరకొండ ప్రధాన రహదారి చారకొండలో ఏర్పడిన గుంతలు

వంగూరు, సెప్టెంబర్ 22 : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లోని మూలమలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. కనీసం సూచిక బోర్డులు కూడా లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరగుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత శాఖ అధికారులు మలుపుల వద్ద కనీసం సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. మండంలంలోని ఉమ్మాపూర్-తిప్పారెడ్డిపల్లి మీదుగా డిండి వెళ్లే రోడ్డుపై ఉన్న మలుపుల వద్ద చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా మండలంలోని తిప్పారెడ్డిపల్లిలో ఉన్న మలుపు ఎంతో ప్రమాదంగా మారి ప్రమాదాలకు అడ్డగా మారింది. రెండు రోజుల కిందట ఆటో-ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో నిజాంబాద్, గాజరకు చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఉమ్మాపూర్-నిజాంబాద్ మార్గంలో కూడా మలుపుల వద్ద చెట్లు ఏపుగా పెరుగడంతోపాటు సంబంధిత శాఖ అధికారులు సూచిక బోర్డులు పెట్టకపోవడంతో ప్రమాదాలు తీవ్రమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామీణ రోడ్లపై ఉన్న మలుపుల వద్ద చెట్లను తొలగించడంతో పాటు సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

> **నిధులు రాగానే సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తాం**
>
> ఉమ్మాపూర్-డిండి రోడ్డును గతేడాది రెన్యూవల్ చేశాం. మలుపుల వద్ద చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పుడు నిధులు లేవు. రోడ్డు షేఫ్టీ నిధులు రాగానే ప్రమాదకర ఉన్న రోడ్డులో సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తాం.
>
> - లక్ష్మీపతి, ఏఈ, రోడ్లు, భవనాల శాఖ, వంగూరు

గుంతలమయంగా చారకొండ-మర్రిపల్లి రోడ్డు

చారకొండ, సెప్టెంబర్ 22 : జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చారకొండ-మర్రిపల్లి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. బైపాస్ రోడ్డు పనులు నత్తనడకన సాగుతుంది. దీంతో మండల కేంద్రం నుంచి మర్రిపల్లి వరకు దాదాపు మూడు కిలోమీటర్ల వరకు ఉన్న ప్రస్తుతం రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జాతీయ రహదారి కావడంతో భారీగా వాహనాల రాక పోకలు సాగుతుంది. రోడ్డుపై అడుగుకో మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడంతో వర్షం నీరుతో మరింత ఆధ్వానంగా మారింది. రాత్రి సమయంలో వాహనదారులకు లోతైన గుంతలు కనిపించకపోవడంతో గుంతలో పడి తీవ్రంగా గాయాలై దవాఖానలకు పాలైన ఘటనలో చాలా ఉన్నాయి. చారకొండలో వాహనాల రద్దీగా ఉండడంతో గుంతలో ఉన్న దుమ్ము రోడ్డు పక్కన ఉన్న ఇండ్లలో, దుకాణాలో చేరి ప్రజలు రోగాల బారీన పడుతున్నారు. కనీసం మరమ్మతులైన చేపట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ పోవడంతో జాతీయ రహదారి అధికారులు, ఆర్‌అండ్‌బీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారి కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా గుంతలో ఎర్రమట్టి పోసి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా గుంతలమయంగా మారిన రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు నివారించాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

నిర్వాసితులకు పరిహారం మంజూరు

బిజినేపల్లి, సెప్టెంబర్ 22 : మండలంలోని మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ భూనిర్వాసితులకు పరిహారం డబ్బులు మంజూరు అయ్యాయి. దాదాపు రూ.80 కోట్ల వ్యయంతో ఐదు గ్రామాల పరిధిలో, తండాలకు చుట్టుపక్కల ఉన్న పంట పొలాలకు నీరు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఏర్పాటు చేశారు. కాగా ప్రాజెక్టు పనులకు భూములు ఇచ్చిన రైతులకు 38 ఎకరాలకు గానూ రూ.4.70కోట్లు ప్రభుత్వం మంజూరు చేశారు. కాగా ఏడాదికిపైగా పరిహారం డబ్బులు పెండింగ్‌లో ఉండడంతో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డికి రైతులు మొరపెట్టుకోగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వానికి నివేదించి డబ్బులు మంజూరు చేయించారు. ఈమేరకు పరిహారం డబ్బులు విడుదల కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పత్తిసాగుపై రైతులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

చారకొండ, సెప్టెంబర్ 22 : పత్తిపంటపై రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఆదివారం మండలంలోని మర్రిపల్లిలో రైతులకు ప్రభాత్ సిడ్స్ కంపెనీ ప్రతినిధి లింగం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితులలో పత్తిపంటకు ఆశించే తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రైతులు మద్ది వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జంగారెడ్డి, తావునాయక్, అంజన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యాదవరెడ్డి, రవీందర్‌రెడ్డి, పాండునాయక్, సత్యనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, పాండు, రాజు, బోజ్యనాయక్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఛలో సంక్షేమభవన్‌ను విజయవంతం చేయాలి

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 22 : సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే ఛలో సంక్షేమభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో ఛలో సంక్షేమ భవన్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో పెంచిన మెస్ చార్జీలతో వసతి గృహాలను నిర్వహిస్తుండడంతో ప్రస్తుతం హాస్టల్‌లో మెనూ అమలు కావడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్‌లో మూడు లక్షల ముప్పైవేల మంది విద్యార్థులు ఉన్నారని వారికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో 858 హాస్టల్స్ అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని వెంటనే వాటికి శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, గణేశ్, కుర్మయ్య, వెంకటయ్య, చంద్రయ్య, పరమేశ్ ఉన్నారు.

వంతెనను పూర్తి చేయాలి

కొల్లాపూర్, సెప్టెంబర్ 22 : సోమశిల సిద్ధేశ్వరం వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకరావు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ హైవే అధికారులతో వంతెన నిర్మాణం గురించి మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా త్వరగతిన వంతెన నిర్మాణానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారితో కూడిన వంతెన నిర్మాణం కోసం సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచినట్లు ఆయన పేర్కొన్నారు.

పదోన్నతి పొందిన ఏఎస్సైకి సన్మానం

అచ్చంపేట, సెప్టెంబర్ 22 : పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు పదోన్నతి పొందిన అధికారిని శాలువాతో సత్కరించారు. వాకర్స్ కుటుంబ సభ్యుడు రెడ్యానాయక్ ఇటీవల హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్సైగా పదోన్నతి పొంది ఉప్పునుంతల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తుండగా ఆయనను మార్నింగ్‌వాక్‌లో భాగంగా స్టేడియం నందు శాలువాతో సత్కరించారు. అనంతరం రెడ్యానాయక్ మాట్లాడుతూ వాకర్స్ అందరు కుటుంబ సభ్యులుగా ఉంటూ అచ్చంపేటకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అచ్చంపేట ప్రజలను ఆరోగ్యంగా ఉంచేందుకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వాకర్స్‌ను ప్రోత్సహిలా చేయడంపై అభినందించారు. ప్రతిరోజు వాకింగ్ చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌ను సన్మానిస్తున్న వాకర్స్ సభ్యులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగర్‌కర్నూల్, బిజినేపల్లిలో ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 22 : నాగర్‌కర్నూల్ జాతీయోన్నత పాఠశాల పదో తరగతి పూర్వ విద్యార్థుల(1998-99) ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. జిల్లా కేంద్రంలోని పాఠశాల ఆవరణలో సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయులు అబ్దుల్లా ఖాన్, మురళీధర్‌రావు, విజయమ్మ, సత్యం, వహీద్‌ఖాన్, రవి, చంద్రశేఖర్, అరుణలనుశాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులతో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వినోద్, మల్లేశ్, రాఘవేందర్, సాయిబాబు, విజయ్, మల్లేశ్, రాజు, మంజుల, శివ తీరు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, సెప్టెంబర్ 22: మండల కేంద్రంలోని బిజినేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 2003-04 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మల్లయ్య గౌడ్, మురళీధరాచారి, ప్రసాద్, రాజశేఖర్, సత్యన్న, ఉమాదేవి, మురళి, శిరీష ఉన్నారు.

అంబట్‌పల్లిలో..

లింగాల, సెప్టెంబర్ 22 : మండలంలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులంత చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అంతకుముందు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు సత్యం, నిరంజన్, అహ్మద్‌హుసేన్‌కు సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

లింగాల : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

జిల్లాలో హైడ్రాను అమలుచేయాలి

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 22 : నాగర్‌కర్నూల్ జిల్లాలో హైడ్రాను వెంటనే అమలు చేయాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి గడ్డం విజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఎంపీ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దకొత్తపల్లిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వెంచర్లు చేసి కట్టడాలు చేపట్టారన్నారు. ప్రభుత్వ ఆస్తులకు గండి కొడుతున్న రియల్ వ్యాపారులకు బుద్ధి చెప్పాలంటే వెంటనే జిల్లాలో హైడ్రాను అమలు చేయాలని పేర్కొన్నారు. అధికారులతో కుమ్మకై ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వెంచర్లు చేసి అమాయకులైన పేద ప్రజలకు విక్రయించడంతో ఎంతో మంది నష్టపోతున్నారన్నారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి హైడ్రాను అమలు చేయాలని కోరారు. వీరికి తెలంగాణ దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు ఎదిరెపల్లి కాశన్న మద్దతు తెలిపారు. సమావేశంలో భారత్ ముక్తి మోర్చా జిల్లా కన్వీనర్ శేఖర్, నాగయ్య, మండల నాయకులు మల్లేశ్, రమేశ్, నర్సింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వంగూరు, సెప్టెంబర్ 22 : మండలంలోని దుందుభీ వాగు సమీపంలోని ఉల్పర గ్రామంలో డంప్ చేసిన ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను రంగా పుల్ వద్ద ఆదివారం తెల్లవారుజామున పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. కల్వకుర్తి మండలం ఎల్లికల్, వంగూరు మండలం అన్నారం గ్రామాలకు చెందిన ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331771-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రేషనలైజేషన్ నిబంధనలు సవరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జక్కారామస్వామి

అచ్చంపేట, సెప్టెంబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన రేషనలైజేషన్ జీవో 25ను వెంటనే సవరణలు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్కా రామస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేటలో జరిగిన డీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశాస్త్రీయమైన, అసంబద్ధమైన జీవోలను తీసుకొచ్చి ప్రాథమిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పేద బిడ్డల చదువును ఆటంకపరిచే జీవోను వెంటనే సవరించాలని పేర్కొన్నారు. నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని తరగతికి ఒక గది, ఒక టీచర్ ఉండి ప్రభుత్వ ప్రాథమిక రంగాన్ని శాస్త్రీయంగా ముందుకు తీసుకు పోయి ప్రజలు, తల్లిదండ్రుల విశ్వాసాలను చూరగొనాలన్నారు. కానీ ఈజీవో ద్వారా తల్లిదండ్రులు, పేదలకు ప్రభుత్వ విద్యావిధానంపై విశ్వాసం లేకుండా చేసి విద్యను ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే ఈ చర్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక విద్యారంగం విద్యా వ్యవస్థకే పునాది, ప్రాథమిక విద్యారంగంలో ఉపాధ్యాయులను లేకుండా చేసి ఆశించిన అభ్యసన ఫలితాలు గాని గుణాత్మక మైన, నైపుణ్యత కలిగిన విద్య ఆశించడం సరైనవిధానం కాదని హితవు పలికారు. 1 నుంచి 10మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, 20 నుంచి 40మందికి ఇద్దరు ఉపాధ్యాయులు, 40 నుంచి 60మందికి ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక పీఎస్ హెచ్ఎం, ప్రతీ 20మందికి ఒక ఉపాధ్యాయుని కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను విద్యావ్యవస్థకు తీరని నష్టం కల్గిస్తుందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి అందరి అభిప్రాయాలు తీసుకోని సవరణలు చేసి కొత్త జీవో తీసుకురావాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, జిల్లా నాయకులు గోవర్ధన్, యాదగిరిరావు, మోతీరాం, ప్రభాకర్‌రావు, నర్సింహులు, డీటీనాయక్, సుజాత, పాండయ్య, ఎల్లయ్య, రాజు, తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, విజయ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.